# అతివలే అధికం..

- ఉమ్మడి జిల్లా తుది ఓటర్ల జాబితా విడుదల
- ఖమ్మం జిల్లాలో 11,96,293 మంది ఓటర్లు
- ఐదు నియోజకవర్గాల్లోనూ మహిళా ఓటర్లే అధికం
- అతి తక్కువ ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా వైరా
- సంక్షిప్త సవరణ జాబితా విడుదల చేసిన ఎన్నికల అధికారులు



ఖమ్మం, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : శాసనసభ ఎన్నికల నిర్వహణకు వేగం పెంచిన భారత ఎన్నికల సంఘం అందుకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో నమోదు చేసుకున్న ఓటర్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ బుధవారం విడుదల చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆరు నెలలుగా జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఓటర్ల నమోదుతోపాటు చేర్పులు, మార్పుల కార్యక్రమాన్ని చేపట్టిన అధికారులు జిల్లాలో ఎలాంటి తప్పులు లేని తుది ఓటర్ల జాబితాను రూపొందించారు. ఐదు నియోజకవర్గాల్లోని 1,439 పోలింగ్ స్టేషన్లలో సవరించిన ఓటర్ల తుది జాబితాలను సిద్ధం చేశారు. అన్ని నియోజకవర్గాల్లోని ఈఆర్వోలు, ఏఈఆర్వోలతోపాటు బూత్ లెవల్ అధికారులకు ఆయా గ్రామాల్లో ఉన్న ఓటర్ల వివరాలను అందుబాటులో ఉంచారు. తుది ఓటర్ల జాబితాను అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రచురించారు. జిల్లావ్యాప్తంగా పురుష ఓటర్లు 5,80,411, మహిళా ఓటర్లు 6,15,807 మంది ఉన్నారు. వీరితోపాటు ట్రాన్స్‌జెండర్లు 75 మంది తమ ఓటును నమోదు చేసుకున్నారు. ఎన్ఆర్ఐలు 146, సర్వీస్ ఓటర్లుగా 682 మంది ఉన్నారు. దివ్యాంగులు 26,968, వయోవృద్ధులు 16,761, 18-19 ఏళ్ల మధ్య ఉన్న యువతీ యువకులు 44,204 మంది ఓటర్లుగా ఉన్నారు. జిల్లాలో మొత్తంగా 11,96,293 మంది ఓటర్లు ఉన్నారని అధికారులు ప్రకటించారు. జిల్లాలో అతి తక్కువ 1,90,755 మంది ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా వైరా ఉండగా.. అత్యధికంగా 3,15,726 మంది ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా ఖమ్మం ఉంది. మిగతా మూడు నియోజకవర్గాలోనూ రెండు లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. వాటిలో పాలేరు 2,32,606, మధిర 2,18,585, సత్తుపల్లి 2,38,621 మంది ఓటర్లు ఉన్నారు.

**నియోజకవర్గాలవారీగా ఓటర్ల వివరాలు ఇలా...**

| నియోజకవర్గం | పురుషులు | మహిళలు | ట్రాన్స్‌జెండర్స్ | మొత్తం |
|---|---|---|---|---|
| ఖమ్మం | 1,51,673 | 1,64,006 | 47 | 3,15,726 |
| పాలేరు | 1,12,607 | 1,19,994 | 05 | 2,32,606 |
| మధిర | 1,05,978 | 1,12,599 | 08 | 2,18,585 |
| వైరా | 93,185 | 97,563 | 07 | 1,90,755 |
| సత్తుపల్లి | 1,16,968 | 1,21,645 | 08 | 2,38,621 |

# భద్రాద్రి జిల్లా ఓటర్లు 9,45,094



- ఓటర్ల తుది జాబితాను ప్రకటించిన కలెక్టర్ ప్రియాంక ఆల
- జిల్లాలో పురుషులకంటే మహిళా ఓటర్లే ఎక్కువ
- పల్లెల్లో అవగాహన కల్పించి ఓటర్లుగా నమోదు చేయించిన అధికారులు
- ఓటు హక్కు వినియోగంపై దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక అవగాహన



దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారి లెనీనా

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ) : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓటర్ల తుది జాబితాను కలెక్టర్ ప్రియాంక ఆల బుధవారం ప్రకటించారు. గత నెల నుంచి కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల ప్రక్రియను పూర్తి చేసిన ఎన్నికల అధికారులు పూర్తిస్థాయి ఓటర్ల జాబితాను రూపొందించారు. ఊరూరా బూత్ లెవల్ సమావేశాలు నిర్వహించి పోలింగ్ కేంద్రాల వద్ద చేర్పులు, మార్పులపై దరఖాస్తులు స్వీకరించిన విషయం విదితమే. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్, బూత్ లెవల్ అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్ ప్రియాంక ఆల ఓటర్ల జాబితాపై స్పష్టత ఇచ్చారు. గత నెల 19 నుంచి ఇప్పటివరకు 68,703 దరఖాస్తులు రాగా.. వాటిపై విచారణ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. జిల్లాలోని 1,095 పోలింగ్ కేంద్రాల పరిధిలో 9,45,094 ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో అత్యధికంగా మహిళా ఓటర్లు ఉన్నట్లు తేలింది. ఇందులో వయసులవారీగా ఓటర్లను కూడా గుర్తించారు.

**మహిళా ఓటర్లే ఎక్కువ...**

ఓటర్ల నమోదులో కూడా మహిళలే ఎక్కువగా ఉన్నట్లు తేటతెల్లమైంది. జిల్లాలో పురుషులు 4,61,315 మంది ఉండగా.. మహిళలు 4,83,741 మంది ఉన్నారు. ఐదు నియోజకవర్గాల్లో కూడా మహిళలే అత్యధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఇందులో 18 నుంచి 19 ఏళ్ల వయసు ఉన్న వారు 22,096 మంది ఉండగా.. 80 ఏళ్ల పైబడిన వారు 13,082 మంది ఉన్నారు. ఓటర్లతోపాటు ప్రతీ ఎన్నికల్లో ఓట్లు వేసే గణాంకాల్లో కూడా మహిళలే ముందంజలో ఉండడం గమనార్హం. ఇప్పటికే ఎన్నికల పరిశీలకులు బాలమాయాదేవి వారం రోజుల నుంచి అధికారులతో ప్రత్యేక సమావేశాలు కూడా ఏర్పాటు చేశారు.

**ఓటు హక్కుపై అవగాహన**

ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించడం కోసం దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్, వృద్ధుల కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల నోడల్ అధికారి స్వర్ణలత లెనీనా ఆయా వర్గాల వారికి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. కొత్తగా ఓటు హక్కు తీసుకోవడంపై కూడా అవగాహన కల్పించారు.

**జిల్లాలో 9,45,094 ఓటర్లు**



కొత్త ఓటర్ల చేర్పులు, మార్పుల తర్వాత తుది జాబితాను ప్రకటించాం. తప్పులు లేకుండా పూర్తిస్థాయిలో కసరత్తు చేసి ఓటరు జాబితాను రూపొందించాం. 1,095 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 698 లొకేషన్లు ఉన్నట్లు గుర్తించాం. కొత్తగా 68,203 దరఖాస్తులు వచ్చాయి. వాటిని ఆన్‌లైన్ చేశాం. చనిపోయిన వారి ఓటును తొలగించి కొత్త వారిని చేర్పించాం. – కలెక్టర్ ప్రియాంక ఆల

| నియోజకవర్గం | పోలింగ్ స్టేషన్లు | ఓటర్ల తుది జాబితా వివరాలు: మేల్ | ఫీమేల్ | ట్రాన్స్‌జెండర్లు | మొత్తం | ఎన్ఆర్ఐ | సర్వీస్ ఓటర్లు | 18-19 సంవత్సరాల వారు | 80 ఏళ్లు పైబడిన వారు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పినపాక | 241 | 95,704 | 98,235 | 4 | 1,93,943 | 05 | 202 | 4,850 | 2,338 |
| ఇల్లెందు | 241 | 1,05,485 | 1,09,040 | 2 | 2,14,527 | 06 | 266 | 5,007 | 3,682 |
| కొత్తగూడెం | 253 | 1,14,995 | 1,21,886 | 22 | 2,36,903 | 25 | 160 | 5,882 | 3,202 |
| అశ్వారావుపేట | 184 | 75,080 | 78,671 | 6 | 1,53,757 | 6 | 51 | 4,117 | 2,090 |
| భద్రాచలం | 176 | 70,051 | 75,909 | 4 | 1,45,964 | 1 | 52 | 2,240 | 1,770 |
| మొత్తం | 1,095 | 4,61,315 | 4,83,741 | 38 | 9,45,094 | 43 | 731 | 22,096 | 13,082 |



బోనకల్ : మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, సర్పంచ్



కొణిజర్ల : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్



అన్నపురెడ్డిపల్లి : బతుకమ్మ చీరెలను అందజేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా



సత్తుపల్లిరూరల్ : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సరస్వతి



నేలకొండపల్లి : బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న జడ్పీ వైస్‌చైర్మన్, ఎంపీపీ

# అదిరే చీరె

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణం
గ్రామాలు, పట్టణాల్లో 'బతుకమ్మ' చీరెల పంపిణీ షురూ..
ఖమ్మంలో మంత్రి అజయ్‌కుమార్,
ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల చేతుల మీదుగా..
చీరెలను మురిపెంగా అందుకుని మురిసిన మహిళలు
సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు



ఇల్లెందు రూరల్ : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్నఎమ్మెల్యే హరిప్రియనాయక్

**తెలంగాణ ఆడపడుచులకు ప్రీతిపాత్రమైన పండుగ.. సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే వేడుక.. ఆడబిడ్డలు మెట్టింటి నుంచి పుట్టింటికి వచ్చి జరుపుకునే బతుకమ్మ పండుగ. పేద ధనిక తేడా లేకుండా మహిళ లందరూ కొత్త చీరెలు ధరించి జరుపుకునే వైభవోపేతమైన పండుగకు సీఎం కేసీఆర్ ఏటా చీరెలు పంపిణీ చేయడం ఆనవాయితీ. తెలంగాణ సిద్ధించిన తర్వాత సర్కారు కానుకగా అందించే చీరెలు ధరించి మహిళ లు పండుగ చేసుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మంత్రి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు మహిళ లకు బతుకమ్మ చీరెలను పండుగ వాతావరణంలో బుధవారం పంపిణీ చేశారు. సంతోషంగా చీరెలు అందుకున్న మహిళ లు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. - నమస్తే నెట్‌వర్క్**



ఖమ్మంలో బతుకమ్మ చీరెలతో మహిళల సందడి





## బతుకమ్మ చీరెలు బాగున్నాయి



సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 4 : ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా కానుకగా అందించిన చీరెలు చాలా బాగున్నాయి. రంగు రంగుల డిజైన్లతో చీరెలు అందంగా ఉన్నాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చీరెలు పంపిణీ చేయడం హర్షణీయం. సీఎం కేసీఆర్ ఆడబిడ్డల కానుకగా చీరెలు పంపిణీ చేయడం శుభపరిణామం.

**– లింగబోయిన నాగమణి, సదాశివునిపాలెం**

## పండుగకు శోభనిచ్చే చీరెలు



పండుగకు ముందుగానే సీఎం కేసీఆర్ మహిళలందరికీ బతుకమ్మ కానుకగా చీరెలు పంపిణీ చేశారు. ఈ చీరలు బతుకమ్మ పండుగకు ముందే పంపిణీ చేయడంతో మహిళలంతా సంతోషంగా పండుగ చేసుకునేందుకు ఉపయోగపడుతాయి. రంగురంగుల డిజైన్లతో నాణ్యత గల చీరెలు పంపిణీ చేయడం అభినందనీయం.

**– తిరునగరి సంధ్యారాణి, సదాశివునిపాలెం**

## సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు



బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు కానుకగా సీఎం కేసీఆర్ ఏటా బతుకమ్మ చీరెలు అందించడం అభినందనీయం. రంగురంగుల నాణ్యత గల చీరెలు వారి అభిరుచులకు అనుగుణంగా తయారు చేసి అందించడంతో మహిళలంతా సంతోషంగా బతుకమ్మ పండుగకు సిద్ధమవుతున్నారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

**– యేసూరి లత, సదాశివునిపాలెం**

# అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలి

**కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**
**యువతకుక్రీడా సామగ్రి పంపిణీ**

పాల్వంచ, అక్టోబర్ 4 : ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఔత్సాహిక క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతో ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేయించారన్నారు. పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం పట్టణ, మండలంలోని యువకులకు క్రీడా సామగ్రి(స్పోర్ట్స్ కిట్స్)ని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది యువకులు క్రీడల్లో నైపుణ్యం కలిగిన వారు ఉన్నారని, వారంతా ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి, తహసీల్దార్ నాగరాజు, మున్సిపల్ కమిషనర్ ఏ.స్వామి, ఎంపీడీవో అప్పారావు, జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, పూసల విశ్వనాథం, దాసరి నాగేశ్వరరావు, కందుకూరి రాము, దారా చిరంజీవి, దుర్గాప్రసాద్, బొందిలి రాంబాబు, నవభారత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



పాల్వంచలో యువకులకు క్రీడా సామగ్రిని(స్పోర్ట్స్ కిట్) అందజేస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



కే.ఎం.బంజరలో ఎస్సీ కమ్యునిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

# దళితబంధు అందరి బంధువు

- బతుకమ్మ చీరల పంపిణీ షురూ..
- గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ
- రూ.7.5 కోట్లతో అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు చేపట్టిన ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, అక్టోబర్ 4 : దళితబంధు పథకం భవిష్యత్‌లో అందరి బంధువు అవుతుందని, గృహలక్ష్మి పథకంతో సొంతింటి కల నెరవేర్చి పేద మహిళలను గృహలక్ష్మిగా మార్చిన గొప్ప నేత సీఎం కేసీఆర్ అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బుధవారం వీ.ఎం.బంజర సప్తపది ఫంక్షన్ హాల్‌నందు 500 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు ఉత్తర్వులు, నియోజకవర్గ వ్యాప్తంగా బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే కేసీఆర్ క్రీడా కిట్లను అందించారు. అనంతరం వీ.ఎం.బంజర, రామచంద్రారావు బంజర, బయ్యన్నగూడెం, తుమ్మలపల్లి, పాత కుప్పెనగుంట్ల, కొత్తకుప్పెనగుంట్ల, మర్లకుంట, కే.ఎం.బంజర, కోండ్రుపాడు, సూరయ్యబంజర, అడవిమల్లెల గ్రామాల్లో సుమారు రూ.7.5కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ లాంటి ఉద్యమ నాయకుడు రాష్ర్టానికే కాకుండా దేశానికి అవసరమన్నారు. యావత్ ప్రజానీకం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారన్నారు. పదేళ్ల కాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు, కేసీఆర్ కిట్ వంటి గొప్ప పథకాలను చేపట్టారన్నారు. మరో అడుగు ముందుకు వేసి గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి పక్కాగా అమలు చేస్తున్నారన్నారు.



కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

**మోదీ వ్యాఖ్యలకు ఖండన**

ఇన్నేళ్లు గడిచినా ఏమీ మాట్లాడని మోదీ నేడు ఎన్నికల కోసం సీఎం కేసీఆర్‌పై అవాకులు చవాకులు పేల్చడం సరికాదని ఎమ్మెల్యే సండ్ర ధ్వజమెత్తారు. కులం లేదు.. మతం లేదు.. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ రాష్ర్టాన్ని చూసి ఓర్వలేక నిందలు మోపడం సరికాదని, గుజరాత్‌కు ఒక న్యాయం, తెలంగాణకు ఒక న్యాయామా.. అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆర్డీవో చక్రవర్తి, ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బుడయ్య(కందిమల్ల వెంకటసత్యనారాయణ), బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి భూక్యా పంతులి, నీలాద్రి చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, పీఆర్ డీఈ నళినీమోహన్, జేఈ సాయి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, భూక్యా పంతులి, తేజావత్ తావునాయక్, వాసం రాణి, మామిడి మైసయ్య, అప్పారావు, తడికమళ్ల సీత, చీకటి రామారావు, లక్కినేని వినీల్, కొత్తగుండ్ల అప్పారావు, తాళ్లూరి శేఖర్‌రావు, గువ్వల వెంకటరెడ్డి, సూరపురెడ్డి నరసింహారెడ్డి, కాక సీతారాములు, ఆవిటి మారేశ్వరరావు, ఉపసర్పంచ్ దుర్గం కృష్ణవేణి, కర్నాటి వీరభద్రరెడ్డి, కొప్పుల గోవిందరావు, లగడపాటి శ్రీను, యలమర్తి వెంకటేశ్వరరావు, బండారుపల్లి నాగేశ్వరరావు, కీసర వెంకటేశ్వర రెడ్డి, తేళ్లూరి నాగేశ్వరరావు, వెంకీ, గోదా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**సండ్రకు జైకొట్టిన లంకాసాగర్ ప్రజలు**

ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు లంకాసాగర్ ప్రజలు బుధవారం రాత్రి జైకొట్టారు. సండ్ర వెంటే మేము.. సండ్రకే మా ఓటు.. జై సండ్ర.. జైజై సండ్ర.. అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




